# ప్రొద్దుటూరు సహకార గృహనిర్మాణ సంఘము



కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణములోని పేద, మధ్య తరగతి ప్రజల గృహనిర్మాణ అవసరాల నిమిత్తము 1948 సంవత్సరము నందు అప్పటి మద్రాసు సహకార సంఘముల చట్టము,1932 మేరకు ప్రొద్దుటూరు సహకార గృహ నిర్మాణ సంఘము ఏర్పాటు గావించబడినది అప్పటి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ మధ్య మరియు పేద తరగతి ప్రజల సొంత ఇంటి కలలను సాకారము చేస్తున్నది.

ఈ సంఘమునకు మొదటి అద్యక్షులుగా ప్రముఖ న్యాయవాది అయినటువంటి శ్రీ.పి.నరసింహారెడ్డి గారు పనిచేసారు. ఈయన తదనంతరము శ్రీ.కొప్పురపు సుబ్బారావు గారు ప్రముఖ వ్యాపార వేత్త అద్యక్షులుగా పనిచేసారు. శ్రీ. ఆకుమళ్ళ పద్మనాభ శాస్త్రిగారు, శ్రీ పాణ్యం యర్రముని రెడ్డి గారు, శ్రీ.వై.వి.సుబ్బారెడ్డి గారు, శ్రీ.ఆనం మల్లికార్జునరెడ్డి గారు, శ్రీ.గాదంశెట్టి చెంచయ్య గారు, శ్రీ.కామిశెట్టి సుబ్రహ్మణ్యం గారు ఈ సంఘానికి అద్యక్షులుగా వ్యవహరించినారు.ప్రస్తుతం శ్రీ.బసిరెడ్డి శంకర్ రెడ్డి గారి అద్యక్షతన ఈ సంఘము తన కార్యకలాపాలను నిర్వహించుచున్నది. ఈ సంఘము ప్రొద్దుటూరు పట్టణమునకే తల మానికమైన మూడు అద్భుతమైన కాలనీలను రూపొందించినది.

1. పాణ్యం యర్రముని రెడ్డి కో-ఆపరేటివ్ కాలని




1968 -1970 సంవత్సరాల మధ్యకాలములో సంఘ అద్యక్షులుగా పనిచేసినటువంటి శ్రీ. పాణ్యం యర్రముని రెడ్డి గారి పేరిట ప్రభుత్వము నుండి 27 ఎకరాల భూమిని సేకరించి ప్రొద్దుటూరు పట్టణానికే తల మానికమైనటువంటి అద్భుతమైన కాలనీని రూపొందించడం జరిగినది. ప్రస్తుతముప్రొద్దుటూరు పట్టణములో ఇదే అత్యంత విలువైన ప్రాంతము. విశాలమైన రోడ్లు గల ఈ కాలని వై.యం.ఆర్.కాలనిగా ప్రసిద్ధి చెందినది. ఈ కాలనీ నందు విశాలమైన పార్కు, గ్రంథాలయము, దేవాలయములు కలిగి అత్యంత రమణీయంగా ఉంటుంది.

2. శాస్త్రినగర్ కాలని




1953-1968 సంవత్సరాల మధ్యకాలములో సంఘ అద్యక్షులుగా పనిచేసినటువంటి ప్రముఖ న్యాయవాది శ్రీ.ఆకుమళ్ళ పద్మనాభ శాస్త్రిగారి పేరిట 8.00 ఎకరాల భూమిని సేకరించి 75 ప్లాట్లతో శాస్త్రి నగర్ అనే కాలనిని రూపొందించడం జరిగినది. ఈ కాలనీ నందు విశాలమైన రోడ్లు కలిగి ఉంది, రోడ్లకిరువైపుల పచ్చదనముతో

విశాలమైన పార్కులతో అత్యంత రమణీయంగా విరాజిల్లుచున్నది. ఈ కాలని నందు అద్భుతమైన శ్రీ రాజ రాజేశ్వరి దేవాలయము కలదు. ప్రతి సంవత్సరము ఈ దేవాలయము నందు దసరా నవరాత్రి ఉత్సవములు అత్యంత రమణీయంగా నిర్వహిస్తున్నారు.

3. కందుల బాలనాగిరెడ్డి కాలని

ప్రొద్దుటూరు పట్టణము నందు మైదుకూరుకు వెళ్ళే రహదారి ప్రక్కన దాదాపు 35.00 ఎకరములలో దాదాపు 465 ప్లాట్లతో ఒక అద్భుతమైన కాలనిని రూపొందించడం జరిగినది. ఈ కాలని మూడవ కాలనిగా ప్రసిద్ధి చెందినది.

ప్రొద్దుటూరు సహకార గృహ నిర్మాణ సంఘము పట్టణమునందు అద్భుతమైన కాలనిలను రూపొందించడమే కాకుండా పట్టణ ప్రజలకు గృహ నిర్మాణ అవసర నిమిత్తమై రు.2.00 లక్షల నుండి రు.5.00 లక్షల వరకు ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంఘాల ఫెడరేషన్ వారి అర్ధక సహాయంతో ఋణాలు మంజూరు చేయుచున్నది. ఈ సంఘము నుండి ఇప్పటి దాదాపు 5000 నుండి 6000 మంది సభ్యులు ఋణాలు పొంది వారి సొంత ఇంటి కలలను నిజం చేసుకొన్నారు. ప్రస్తుతము ఈ సంఘం వారి యొక్క సొంత నిధుల నుండి కూడా సభ్యులకు ఋణాలు మంజూరు చేస్తూ లాభాల బాటలో పని చేస్తూ, ఆర్జించిన లాభాలలో సంఘ సభ్యులకు డివిడెండు రూపేణా లాభాలలో వాటా ప్రకటిస్తున్నది. 2015 – 2016 అర్ధిక సంవత్సరమునకు సంఘము రూ.26.00 లాభము ఆర్జించినది.




## ప్రొద్దుటూరు సహకార గృహ నిర్మాణ అధ్యక్షులుగా పనిచేసిన ప్రముఖులు





B.Sivasankar Reddy